### మూడేళ్లైనా పట్టాలు అయ్యేది కాదు..



నర్మెట, నవంబర్ 20 : కేసీఆర్ సారు రాకముందు కాంగ్రెస్ పాలించే రోజుల్లో భూమిని పట్టా చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ మూడేళ్లు తిరిగినా పట్టా అయ్యేది కాదు. సీఎం కేసీఆర్ సారు తీసుకొచ్చిన ధరణితో భూమిని కొనగానే రైతుల పేరు మీదికి మార్చుతున్నారు. ధరణిని తీసేసి పాత పద్ధతి పెడితే అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తుంది. రైతులకు ధరణితోపాటు రైతుబంధు సాయం అందిస్తూ మా అందరి గుండెల్లో కేసీఆర్‌సారు నిలిచాడు. ఇప్పుడేమో ధరణిని తీసేసి పాత పద్ధతి పెట్టాలని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. పాత పద్ధతి ద్వారా మళ్లీ రైతులకు పాతకష్టాలు మొదలవుతాయి.

***- కొన్నె ఎల్లయ్య, రైతు నర్మెట***

### నిమిషాల్లో పాస్‌పుస్తకం



బచ్చన్నపేట, నవంబర్ 20 : నిమిషాల్లో పాస్‌పుస్తకానికి సంబంధించి పత్రాలు వస్తున్నయ్. ధరణి ఎంతో సౌకర్యంగా ఉంది. గతంలో అయితే రిజిస్ట్రేషన్ కోసం అటు జనగామ, ఇటు చేర్యాలకు పోయేది. నెలల తరబడి తిరిగేది. వీఆర్వోలు, పట్వారీల దోపిడీకి అంతే లేదు. వేలకు వేలు లంచాలు ఇచ్చినా, సకాలంలో పాసుపుస్తకాలు రాకపోయేది. ఇప్పుడైతే మండల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్లు. నిమిషాల్లో పట్టా హక్కు పత్రాలు ఇస్తున్నరు. పదిహేను రోజుల్లో ఒరిజినల్ పట్టాదారు పుస్తకం ఇంటికే వస్తుంది. ఇంత మంచి సౌలత్ ఉండంగా.. కాంగ్రెసోళ్లు పాత పద్ధతి తీసుకొస్తామంటారా. వాళ్లకు తగిన బుద్ధి చెబుతాం. కేసీఆర్ చేస్తున్న పనులు ఎంతో బాగున్నయ్. మళ్లీ ఆయనకే మా మద్దతు. కారు గుర్తుకే ఓటేస్తాం. మళ్లీ గెలిపిస్తం. కాంగ్రెస్‌ను బొందపెడ్తాం..

***- మినలాపురం బాలమల్లయ్య , కొడవటూరు, బచ్చన్నపేట మండలం***





ప్రచారం చేస్తున్న జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు కావ్యశ్రీరెడ్డి

## అధికారంలోకి రాగానే మహిళలకు 'సౌభాగ్యలక్ష్మి'

**జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు కావ్యశ్రీరెడ్డి**

బచ్చన్నపేట, నవంబర్ 20 : గ్రామాల అభివృద్ధితోపాటు తెలంగాణ సర్కారు మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేలు ఇవ్వబోతుందని జాగృతి మాజీ మండల అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గోపాల్‌నగర్‌లో సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు రమేశ్, వార్డు సభ్యులు ప్రసన్న, మహిళలతో కలిసి ఇంటింటా బొట్టు పెట్టి కారుగుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆలింపూర్‌లో సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నర్సిములు, రిటైర్డు ఆర్మీ దండ్యాల కరుణాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అంబదాసుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దాసారం శ్రీనివాస్, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ బాల్‌రెడ్డి, రవి, సత్యనారాయణ, నర్సిములు, యాదిరెడ్డి, శ్రీరాములు, ఉపేందర్‌రెడ్డి, మల్లేశ్, భిక్షపతి పాల్గొన్నారు. బచ్చన్నపేటలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావీద్, సిద్ధులు, గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, ఆంజనేయులుగౌడ్, అరుణ, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, విజయ్, వినోద్ పాల్గొన్నారు.

### నేడు బచ్చన్నపేటలో 'పల్లా' ప్రచారం..

బచ్చన్నపేట మండలంలోని ఆరు గ్రామాల్లో నేడు జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 9గంటలకు గోపాల్‌నగర్‌లో, 10గంటలకు బచ్చన్నపేటలో, 3గంటలకు ఆలింపూర్‌లో, 5గంటలకు వీఎస్సార్.నగర్‌లో, 6గంటలకు కట్కూర్‌లో, రాత్రి 8గంటలకు బండనాగారంలో పల్లా ప్రచారం ఉంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### 'పల్లా ' గెలుపు కోరుతూ పాదయాత్ర..

బచ్చన్నపేట : పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ సోమవారం మండలంలోని తమ్మడపల్లికి చెందిన మ్యాక రమేశ్ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి కొమురవెల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. యాత్రకు బచ్చన్నపేటలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నాయకులు కైసర్, వినోద్, చేర్యాలలో మున్సిపల్ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ నేతలు సంఘీభావం తెలిపారు. అనంతరం పల్లా భారీ మెజార్టీతో గెలిచేలా దీవించు తండ్రీ అంటూ కొమురవెల్లిలో మల్లికార్జున స్వామిని మొక్కులు చెల్లించారు.

# తెలంగాణ బాద్‌షా సీఎం కేసీఆరే

- **కన్న తండ్రికే అన్నం పెట్టని కొమ్మూరి ప్రజలకు ఎలా సేవ చేస్తడు**
- **అభివృద్ధికే పట్టం కట్టండి..**
- **బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం**






గానుగుపహాడ్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్‌ను అభినందిస్తున్న పల్లా

జనగామ రూరల్, నవంబర్ 20 : గుజరాత్ నుంచి అమిత్‌షా వచ్చినా, ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ వచ్చినా, అమేథీ నుంచి ప్రియంక గాంధీ వచ్చినా తెలంగాణలో తెలంగాణకు బాద్‌షా సీఎం కేసీఆర్ మాత్రమేనని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గానుగుపహాడ్ కల్యాన్‌నగర్, యశ్వంతాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో పల్లాకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తనతో పోటీ పడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీలు మార్చాడని తెలిపారు. కొమ్మూరి తన తల్లిదండ్రులను కూడా పట్టించుకోవడం లేదని, స్వయంగా తండ్రే తన కొడుకుకు ఓటు వేయొద్దని ప్రచారం చేస్తున్నాడని తెలిపారు. తల్లిదండ్రులను చూడని కొమ్మూరి రేపు జనగామ ప్రజలను ఏ విధంగా చూస్తాడో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటుకు నోటు అందిస్తూ అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని, ఆయన మాటాలు పట్టించుకోవద్దన్నారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్న రేవంత్ పీసీసీ పదవిని కొనుక్కున్నాడన్నారు. అలాంటి నాయకులు అవసరం లేదన్నారు. జనగామ ప్రాంతం అభివృద్ధి సాధించేందుకు, బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నుంచి భారీగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలు వారి రాష్ట్రాల్లో అమలు చేయడం లేదని ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. అత్తకు ఆసరా... కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి అందజేస్తున్న కేసీఆర్ వెంటే ప్రజలు ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసే అసత్య ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ సీఎం కావడానికి ఉప్పల్ నుంచి తిరుపతి వరకు సైకిల్‌పై వెళ్లే ఆనంద్‌గౌడ్‌కు పల్లా అభినందనలు తెలిపారు. ఎర్రకుంట తండాలో ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యలు లంబాడిలతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో నాయకులు జల్లి సిద్ధయ్య, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, ధర్మాసంతోష్‌రెడ్డి, జనగాం వీరేందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల కళింగరాజు, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు బొల్లం శారద, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, సర్పంచులు సానబోయిన శ్రీనివాస్, గుగులోత్ మంజుల, గండి లావణ్యాప్రవీణ్, ఎంపీటీసీ పద్మాబాలస్వామి, మండల పార్టీ కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మైనార్టీ మండల అధ్యక్షుడు పాషా, మాజీ సర్పంచులు గుర్ర కుమార్, శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ కారింగుల రాంచంద్రరెడ్డి, కవితాకాల్‌రాం, నాయకులు స్వామినాయక్, నర్సింహ, భాస్కర్, సిద్ధులు, సంపత్, సంతోష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**జిల్లాకు వంద అదనపు**

## బ్యాలెట్ యూనిట్లు

జనగామ చౌరస్తా, నవంబర్ 20 : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లాకు వంద అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్‌ఎల్‌సీ)ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించి 290పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అదనంగా 25 శాతం ఈవీఎం, 363 బ్యాలెట్ యూనిట్స్‌ను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ఈ జిల్లా ఎన్నికల సహాయ అధికారి సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావెల రవి, ఉడు త రవి, విజయ్ భాస్కర్, వెంకట మల్లయ్య, ఎన్‌ఐసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.




ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ చౌరస్తా, నవంబర్ 20 : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో యాదవ కుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్లా హాజరై మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా యాదవుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రెండో విడుత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. నవంబర్ 30న ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, యాదవ కుల సంఘం గౌరవ అధ్యక్షులు కానుగంటి ముత్తయ్య, పోతర్ల పెద్ద యాదగిరి, అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, ఉపాధ్యక్షుడు వీరబోయిన కుమార్, పులిగిళ్ల చంద్రయ్య, జంగ మైసయ్య, కూకట్ల సంతోశ్ కుమార్, పోతర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణలో కేసీఆరే రథసారథి

- **జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు**

బచ్చన్నపేట, నవంబర్ 20 : తెలంగాణలో కేసీఆర్ ఎక్కరే రథసారథి అని, ఒకరి చేతి కిందకు పోవాల్సిన అవసరం మనకు లేదని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దబ్బగుంటపలి, కొన్నె గ్రామాలకు చెందిన సుమారు రెండు వందల మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, కొప్పురపు సిద్ధారెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఉమ్మెంతల మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చల్లా మహిపాల్‌రెడ్డి తన అనుచరులు రెండువందల మందితో జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తో సుస్థిర పాలన సాధ్యమన్నారు. ఢిల్లీ గులాంల కిందికి మళ్లీ మనం పోవద్దని సూచించారు. తెలంగాణలో కేసీఆర్ ఒక్కడే రథసారథి అన్నారు. కాంగ్రెస్‌లో ఎవరికి వారు సీఎం అభ్యర్థులన్నారు. ఒకరి చేతి కిందకు పోవాల్సిన అవసరం మనకు లేదన్నారు. పేద వర్గాల కోసం ఏర్పాటు చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, నాయకులు రామాంజనేయులు, సిద్ధిరాములు, శివ కుమార్, క్రాంతి, సంపత్, శ్రీనివాస్, రామచంద్రయ్య, ప్రభాకర్, మల్గ కుమార్ పాల్గొన్నారు.



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి